సాక్షి హైదరాబాద్

ఆదివారం । 13 । ఆగస్టు । 2023



మొక్కలు నాటి..

లక్డీకాపూల్ : ఎంపీ సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా శనివారం నిమ్స్‌లో డైరెక్టర్ డాక్టర్ ఎన్. బీరప్ప, వైద్యులు మొక్కలు నాటారు.



రేపటి నుంచి ప్రజావాణి

సాక్షి, సిటీబ్యూరో: ఎట్టకేలకు హైదరాబాద్ కలెక్టరేట్‌లో 'ప్రజావాణి' కార్యక్రమం పునరుద్ధరణకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 14 నుంచి కార్యక్రమాన్ని పునఃప్రారంభించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

ఎంఎంటీఎస్ రైళ్లు రద్దు

సాక్షి, సిటీబ్యూరో: ట్రాక్ నిర్వహణ, మరమ్మతుల కారణంగా సిటీ లోని వివిధ మార్గాల్లో 22 ఎంఎంటీఎస్ సర్వీసులను ఈ నెల 14 నుంచి 20 వరకు రద్దు చేయనున్నట్లు ద.మ. రై సీపీఆర్వో సీహెచ్ రాకేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు లింగంపల్లి- నాంపల్లి, ఉందానగర్- లింగంపల్లి, ఫలక్‌నుమా- లింగంపల్లి, రామచంద్రాపురం- ఫలక్‌నుమా, ఉందానగర్-లింగంపల్లి, నాంపల్లి-లింగంపల్లి మధ్య నడిచే సర్వీసులు రద్దు కానున్నాయి.



ఎయిర్‌పోర్ట్ కిటకిట

పదిహేను రోజులుగా శంషాబాద్ విమానాశ్రయం కిటకిటలాడుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రధానంగా డిపార్చర్ టెర్మినల్ వద్ద ట్రాఫిక్ జామ్ నిత్యకృత్యంగా మారుతోంది. ఉన్నత చదువుల కోసం విదేశాల బాటపడుతున్న విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు పలికేందుకు వచ్చే బంధుగణం, స్నేహితులతో ఇలా కిక్కిరిసిపోతోంది. టెర్మినల్ ప్రాంతం ఇసుకేస్తే రాలనంత జనంతో నిండిపోయిన దృశ్యాలు శనివారం ఇలా కనిపించాయి..

– శంషాబాద్





అప్పు తీసుకున్నవారు చెల్లించకపోవడంతో..

మహిళ ఆత్మహత్య

కాచిగూడ: ఓ మహిళ అధిక మొత్తంలో ట్యాబ్‌లెట్లు మింగి ఆత్మహత్య చేసుకున్న ఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. బర్కత్‌పురలోని సాయి సురభిలక్ష్మి అపార్ట్‌మెంట్‌కు చెందిన హరీష్ భార్య రేఖా భవాని (59) కొంత కాలంగా తెలిసిన స్నేహితులు, బంధువులకు లక్షల రూపాయలు అప్పుగా ఇచ్చింది. కొద్ది రోజులుగా ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని అనేకసార్లు అడిగింది. అప్పు తీసుకున్న వారు తిరిగి చెల్లించకపోవడంతో మనస్తాపానికి గురైన ఆమె శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో అధిక మొత్తంలో ట్యాబ్‌లెట్లు తీసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కుమారుడు అవినాశ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అప్పుల ఒత్తిడితో వ్యక్తి అదృశ్యం

చిక్కడపల్లి: అప్పులు ఎక్కువ అయ్యాయని ఫుడ్ డెలివరీబాయి అదృశ్యమైన ఘటన చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శనివారం ఇన్‌స్పెక్టర్ పి.నరేష్, ఎస్సై నాగరాజుల కథనం ప్రకారం.. సిద్దిపేట జిల్లా భూంపల్లి మండలం, వీరారెడ్డి గ్రామానికి చెందిన బోయమాధవరాయుడు(26), చిక్కడపల్లి బాలాజీ మెన్స్ హాస్టల్‌లో గత రెండు నెలలుగా సోదరులతో కలిసి ఉంటున్నాడు. కాగా గత కొంత కాలంగా ఫుడ్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో అతనికి అప్పులు ఎక్కువ కావడంతో బతుకుదెరువుకోసం నగరానికి వచ్చి పనిచేస్తున్నాడు. అప్పులు తీరడం లేదని మనస్తాపం చెంది 4వ తేదీన తాను ఉంటున్న హాస్టల్ నుండి వెళ్లిపోయాడు. అతడి ఫోన్ స్విచ్ఛ్ ఆఫ్ రావడంతో కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. భార్య మౌనిక ఫిర్యాదు మేరకు పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

లేడీ కిల్లర్

అప్పు తీసుకుని చంపేసింది

- మహిళ మృతదేహం దహనం ఘటనలో వీడిన మిస్టరీ
- ఆర్థిక లావాదేవీల కారణంగా హత్య.. ఆపై దహనం
- మృతురాలి నగలు తాకట్టు పెట్టి అజ్మీర్‌కు ఫ్లైట్ టికెట్లు
- మధ్యాహ్నం హతమార్చి రాత్రి వరకు ఇంట్లోనే మృతదేహంతో..
- వివరాలు వెల్లడించిన శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి

శంషాబాద్: అప్పు ఇవ్వడమే ఆ మహిళ పాలిట మరణ శాసనమైంది. డబ్బులు తీసుకున్న మహిళే ఆమె ఉసురు తీసింది. శంషాబాద్‌లో సంచలనం రేపిన మహిళ హత్య కేసులో నిందితురాలిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పట్టణంలోని శ్రీనివాస్ ఎన్‌క్లేవ్‌లో గురువారం అర్ధరాత్రి మహిళను హత్య చేసి మృతదేహాన్ని తగులబెట్టిన కేసును శంషాబాద్ ఎస్‌ఓటీ, ఆర్‌జీఐఏ పోలీసులు ఛేదించారు. ఘటనా స్థలంలో లభించిన మెడికల్ స్లిప్‌తో పాటు కాలి మెట్టెలు, తాళంచెవిలతో పాటు సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించి పురోగతి సాధించారు. శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..

మొదట అదృశ్యం కేసు నమోదు..

శుక్రవారం ఓ వైపు హత్యకు సంబంధించిన కేసు దర్యాప్తు జరుగుతున్న సమయంలో రాళ్లగూడ దొడ్డి బస్తీకి చెందిన లక్ష్మయ్య తన భార్య మంజుల (45) గురువారం ఆస్పత్రికి వెళ్తొస్తానంటూ బయటికి వెళ్లి తిరిగి రాలేదని శంషాబాద్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల వద్ద తాళం చెవిల ఆధారంగా మంజుల ఇంట్లో ఉన్న కప్‌బోర్డ్ తెరిచి చూడడంతో పాటు మెడికల్ స్లిప్‌పై ఉన్న కొద్ది అక్షరాలు కూడా మంజుల అని రాసి ఉండడంతో లక్ష్మయ్యను ఉస్మానియా ఆస్పత్రికి తీసుకెళ్లి మృతదేహాన్ని చూపించడంతో మంజులదిగా నిర్ధారించుకున్నారు.

అసలేం జరిగింది?

నిజామాబాద్ జిల్లా సాటాపూర్ గ్రామానికి చెందిన రిజ్వానా బేగం (27) ఏడేళ్ల పాటు శంషాబాద్ ఎయిర్‌పోర్టులోని ఓ సంస్థలో పని చేసింది. మూడేళ్ల కిందట చేయి విరగడంతో రాళ్లగూడ దొడ్డిలో ఫ్యాన్సీ స్టోర్‌ను నడిపిస్తోంది. ఓ వ్యక్తికి రెండో భార్యగా పెళ్లి చేసుకున్నప్పటికీ శంషాబాద్‌లోని శ్రీనివాస్ ఎన్‌క్లేవ్‌లో ఒంటరిగా ఉంటోంది. రాళ్లగూడ దొడ్డిలో రిజ్వానాకు దుకాణం ఉండడంతో స్థానికంగా ఉండే మంజులతో పరిచయమైంది. మంజుల రెండేళ్ల క్రితం రిజ్వానాకు రూ.లక్ష అప్పు ఇవ్వడంతో దానిని ఆమె వడ్డీతో చెల్లించింది. ఆ తర్వాత మళ్లీ మరో యాభై వేల అప్పు తీసుకుని వడ్డీ చెల్లిస్తోంది. తాజాగా ఈ నెల 9న మంజుల



హతురాలు మంజుల (ఫైల్)



నిందితురాలు రిజ్వానా బేగం



నుంచి మరో యాభై వేల రూపాయలను అప్పును రిజ్వానా తీసుకుంది. మరుసటి రోజు 10 తేదీన బాండ్ పేపర్ రాసుకోడానికి శ్రీనివాస్ ఎన్‌క్లేవ్‌లో ఉన్న ఇంటికి రమ్మని మంజులకు చెప్పింది. దీంతో మంజుల ఆస్పత్రికి వెళ్లి అక్కడి నుంచి రిజ్వానా ఇంటికి వెళ్లింది.

పథకం ప్రకారమే..

- రిజ్వానాకు ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావడం .. వడ్డీ భారాలు తొలగించుకోవడానికి మంజులను అంతమొందించాలనుకుంది. మంజుల ధరించిన నగలు కూడా తీసుకోవాలని నిర్ణయించుకుంది. ఈ మేరకు తన దుకాణం వద్ద విక్రయించే పెట్రోలు ఇంటికి తెచ్చి పెట్టుకుంది. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఇంటికి వచ్చిన మంజులను అన్నం తినమని అడిగింది. బిర్యానీ కావాలని ఆమె అడగడంతో కోపంలో ఉన్న రిజ్వానా ఒక్కసారిగా కళ్లలో కారం పొడి చల్లింది. చీర కొంగును గొంతుకు బిగించి ఊపిరాడకుండా చేసి ప్రాణం తీసింది. ఆ తర్వాత మృతదేహాన్ని మంచం కిందే దాచి పెట్టింది. రాత్రి 11 గంటల తర్వాత గోనె సంచిలో వేచి బెడ్‌షీట్ చుట్టేసి మొదటి అంతస్తు నుంచి కిందికి తీసుకొచ్చింది. తాను నివసించే గృహానికి అరవై మీటర్ల దూరంలోకి తీసుకెళ్లి ముందుగానే తెచ్చిపెట్టుకున్న పెట్రోలు పోసి తగులబెట్టేసింది. ఆ తర్వాత తన నీలిరంగు హోండా యాక్టివా వాహనంపై ఓ గంట పాటు చక్కర్లు కొట్టి కొత్తూరు వైపు వెళ్లింది. ఉదయం వరకు అక్కడే ఉంది. మంజుల ఫోన్‌ను హుడా కాలనీ వద్ద పారేసింది.

ముత్తూట్‌లో తాకట్టు అజ్మీర్‌కు టికెట్లు..

సంచలనం రేపిన ఈ హత్య కేసును ఓ వైపు పోలీసులు దర్యాప్తు చేస్తుండగానే.. మంజుల మెడలోంచి తీసుకున్న మూడు తులాల పుస్తెల తాడును రిజ్వానా శంషాబాద్‌లోని ముత్తూట్ ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టి రూ.83 వేలు తీసుకుంది. వాటితో తన భర్తకు తనకు కలిపి ఈ నెల 26 అజ్మీర్ వెళ్లేందుకు ఫ్లైట్ టికెట్లు కొనుగోలు చేసింది.

దొరికింది ఇలా..

అదృశ్యమైన మహిళే హత్యకు గురైందని నిర్ధారించుకున్న పోలీసులు సీసీ టీవీలో కనిపించిన బ్లూ హోండా యాక్టివాపై ఆరా తీశారు. అది సమీపంలోనే ఉండే రిజ్వానాదిగా తేలింది. దీంతోపాటు మంజుల ఫోన్ 10వ తేదీన అధికంగా రిజ్వానాతో మాట్లాడినట్లు తేల్చారు. మంజుల భర్త కూడా రిజ్వానాకు తన భార్య డబ్బులు అప్పుగా ఇచ్చిందని చెప్పడంతో నిర్ధారించుకున్న పోలీసులు. శనివారం ఉదయం శ్రీనివాస్ ఎన్‌క్లేవ్‌లోని తన గదిలోనే ఉన్న రిజ్వానాను అరెస్ట్ చేసి విచారించగా.. మంజులను తానే హత్య చేసినట్లు చెప్పింది. ఆమె నుంచి రూ.50 వేల నగదు, బంగారు కమ్మలు, రెండు ఫోన్‌లు, ద్విచక్రవాహనం, కాలిపోయిన బాండ్‌పేపర్లు స్వాధీనం చేసుకున్నారు. కేసును త్వరితగతిన ఛేదించిన శంషాబాద్ ఏసీపీ రాంచందర్‌రావు, ఆర్‌జీఐఏ సీఐశ్రీనివాస్, ఎస్‌ఓటీ సీఐ సత్యనారాయణ, ఎస్ఐ తరుణ్‌రెడ్డి తదితరులను డీసీపీ అభినందించారు.

10 రోజులు.. రూ.14,324 కోట్లు



సర్కార్ ఖజానాకు భారీ ఆదాయాన్నిచ్చిన హెచ్ఎండీఏ

- కోకాపేట్ నియో పోలిస్ భూములపై రూ.3,319 కోట్లు
- బుద్వేల్ భూముల ద్వారా రూ.3,625.73 కోట్లు
- ఔటర్‌రింగ్ రోడ్డు లీజు మొత్తం రూ.7,380 కోట్లు
- తాజాగా లీజు మొత్తాన్ని చెల్లించిన ఐఆర్‌బీ
- ఇక ఐఆర్‌బీ గోల్కొండ ఎక్స్‌ప్రెస్ పరిధిలోకి ఔటర్

సాక్షి, సిటీబ్యూరో: భూముల అమ్మకాలు, ఔటర్ లీజు రూపంలో ప్రభుత్వానికి పది రోజుల్లో ఏకంగా రూ.14,324 కోట్ల ఆదాయం సమకూరింది. జీఓ 111 రద్దు అనంతరం రియల్ భూమ్ పడిపోయిందనుకుంటున్న తరుణంలో హెచ్ఎండీఏ వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన ఆన్‌లైన్ బిడ్డింగ్‌లో రియల్ ఎస్టేట్ దిగ్గజ సంస్థలు పోటాపోటీగా పాల్గొన్నాయి. దీంతో హెచ్ఎండీఏకు భారీఎత్తున ఆదాయం లభించింది. ఈ నెల మొదటి వారంలో కోకాపేట్‌లోని నియోపోలిస్ రెండో దశ భూములకు నిర్వహించిన ఆన్‌లైన్ బిడ్డింగ్‌లో 45.33 ఎకరాలపై ఏకంగా రూ.3,319.60 కోట్ల ఆదాయం లభించింది. అనూహ్యంగా ఎకరం రూ.100 కోట్లకుపైగా అమ్ముడు కావడం సంచలనంగా మారింది. కోకాపేట్‌లో సగటున ఎకరం రూ.73.23 కోట్ల చొప్పున విక్రయించగా, బుద్వేల్‌లో ఎకరానికి గరిష్ఠంగా రూ.41.25 కోట్ల చొప్పున అమ్ముడైంది. సగటున ఎకరం రూ.36.25 కోట్ల చొప్పున విక్రయించారు. బుద్వేల్‌లో మొత్తం 100.01 ఎకరాలపై ప్రభుత్వానికి రూ.3,625.73 కోట్లు ఆదాయం లభించింది.

- ఔటర్‌రింగ్ రోడ్డు లీజును దక్కించుకున్న ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా సంస్థ తాజాగా రూ.7,380 కోట్లను ఏకమొత్తంగా హెచ్ఎండీఏకు చెల్లించింది. దీంతో గత పది రోజుల్లోనే సుమారు రూ.14,324 కోట్లకు పైగా ఆదాయాన్ని హెచ్ఎండీఏ సమకూర్చింది. మరోవైపు మోకిల, షాబాద్‌లలో విక్రయించిన ప్లాట్లపైనా రియల్ ఎస్టేట్ వర్గాలు, మధ్యతరగతి ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభించింది. ఈ నెలలో మేడ్చల్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లోని మరిన్ని భూములను విక్రయించేందుకు తాజాగా నోటిఫికేషన్ విడుదల చేశారు. వచ్చే నెల రోజుల్లో మరో రూ.వెయ్యి కోట్ల వరకు ఆదాయం లభించే అవకాశం ఉన్నట్లు హెచ్ఎండీఏ అధికారులు అంచనా వేస్తున్నారు.

ఇక 'ఐఆర్‌బీ' ఔటర్..

- హైదరాబాద్ నగరం చుట్టూ మణిహారంలా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఔటర్ రింగ్‌రోడ్డు ఐఆర్‌బీ ఖాతాలో చేరిపోయింది. లీజు ఒప్పందం ప్రకారం రూ.7,380 కోట్లను ఐఆర్‌బీ సంస్థ శుక్రవారం అర్ధరాత్రి హెచ్ఎండీఏకు చెల్లించింది. టోల్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ (టీఓటీ) పద్ధతిలో ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా సంస్థ 158 కిలోమీటర్ల ఔటర్ రింగ్‌రోడ్డు లీజును దక్కించుకున్న సంగతి తెలిసిందే. 30 ఏళ్ల పాటు లీజు కొనసాగనుంది. సెప్టెంబరు 24 వరకు టెండర్ మొత్తాన్ని చెల్లించేందుకు గడువు ఉన్నప్పటికీ ఆగస్టులోనే చెల్లించడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. దీంతో ఇప్పటి వరకు హెచ్ఎండీఏ ఆధ్వర్యంలోని హెచ్‌జీసీఎల్ నిర్వహణలో ఉన్న ఔటర్ శుక్రవారం అర్ధరాత్రి నుంచే ఐఆర్‌బీ అనుబంధ ఐఆర్‌బీ గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌వే ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్వహణలోకి వెళ్లినట్లు హెచ్ఎండీఏ అధికారులు తెలిపారు.
- ఆది నుంచీ వివాదాస్పదంగా మారిన ఔటర్ లీజు వ్యవహారంలో అధికారులు చివరి నిమిషం వరకు గోప్యతను పాటించారు. టెండర్ నిబంధనల మేరకు లీజు మొత్తాన్ని ఒకేసారి చెల్లించాల్సి ఉండడంతో లీజు సొమ్ము చేతికి అందే వరకు బయటికి రాకుండా అధికారులు జాగ్రత్తలు పాటించారు. నానక్‌రాంగూడలోని హెచ్‌జీసీఎల్ కార్యాలయంలో ఎంతో జాగ్రత్తగా లీజు ప్రక్రియను పూర్తి చేశారు. దీంతో ఇప్పటి వరకు హెచ్‌జీసీఎల్ పక్షాన టోల్ వసూలు చేసిన ఈగిల్ ఇన్‌ఫ్రా నుంచి ఐఆర్‌బీ గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌వేకు టోల్ నిర్వహణ బదిలీ అయింది.
- 158 కిలోమీటర్ల ఔటర్ మార్గంలో 121కి పైగా టోల్‌గేట్లు ఉన్నాయి. ప్రతి రోజు లక్షకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తాయి.కొంతకాలంగా ఔటర్‌పై వాహనాల రాకపోకలు గణనీయంగా పెరిగాయి. ప్రతి నెలా సుమారు రూ.550 కోట్ల వరకు టోల్ రూపంలో ఆదాయం వస్తోంది. ఇకనుంచి ఈ మొత్తం ఐఆర్‌బీ ఖాతాలోకి వెళ్లనుంది.

న్యూస్‌రీల్

21వ అంతస్తు నుంచి దూకి యువతి ఆత్మహత్య



పోలపల్లి బిందుశ్రీ (ఫైల్)

గచ్చిబౌలి: ల్యాంకోహిల్స్‌లో 21వ అంతస్తు నుంచి దూకి ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. డీఐ చంద్రశేఖర్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. కాకినాడ జగ్గంపేటకు చెందిన పోలపల్లి కృష్ణ జీవనోపాధి కోసం బంజారాహిల్స్‌లోని షౌకత్‌నగర్‌కు వలస వచ్చి హౌస్‌కీపింగ్ పనులు చేస్తున్నాడు. కృష్ణ కూతురు బిందుశ్రీ (28) పదేళ్లుగా మణికొండ ల్యాంకోహిల్స్‌లో– 15 ఎల్‌హెచ్ 2104లో నివాసం ఉంటున్న పూర్ణచంద్ ఇంట్లో పని మనిషిగా చేస్తోంది. హైఎండ్‌హో థియేటర్స్ బిజినెస్ చేసి కాకినాడకు చెందిన పూర్ణచంద్ ఇంట్లోనే సర్వెంట్ రూమ్‌లో బిందుశ్రీ ఉంటోంది. శనివారం తెల్లవారు జామున ఫోన్ మాట్లాడుకుంటూ వాష్ ఏరియా నుంచి బిందుశ్రీ కిందికి దూకడంతో తల ఛిద్రమై అక్కడికక్కడే మృతి చెందింది. గమనించిన సెక్యూరిటీ సిబ్బంది వెంటనే పూర్ణచంద్‌కు సమాచారం ఇచ్చారు. రాయదుర్గం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. తన కూతురు మృతిపై అనుమానాలు ఉన్నాయని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఆమె తండ్రి కృష్ణ పేర్కొన్నారు.

ఉస్మానియా వర్సిటీ ఉన్నతికి కృషి



భూమి పూజలో మంత్రులు కేటీఆర్, సబితా రెడ్డి, తలసాని, ఎమ్మెల్సీ వాణీదేవి తదితరులు

మంత్రి కేటీఆర్

- నిజాం కళాశాలలో బాయ్స్ హాస్టల్ నిర్మాణానికి శంకుస్థాపన

గన్‌ఫౌండ్రీ: ఉస్మానియా విశ్వవిద్యాలయం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి కేటీఆర్ అన్నారు. శనివారం బషీర్‌బాగ్‌లోని నిజాం కళాశాలలో బాయ్స్ హాస్టల్, తరగతి గదుల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో నిజాం కాలేజీలో చదివిన మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి.. దీని అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని గుర్తు చేశారు. తాను కూడా నిజాం కళాశాలలోనే విద్యను అభ్యసించానని, కళాశాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని వెల్లడించారు. ఒక జాతీయ సంస్థ నిర్వహించిన సర్వేలో ఉస్మానియా విశ్వవిద్యాలయం 4వ స్థానంలో నిలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గతంలో నిజాం కళాశాల బాలికలకు వసతిగృహం లేదని తన దృష్టికి రాగా తక్షణమే వసతి గృహాన్ని నిర్మించినట్లు తెలిపారు.

నిజాం కాలేజీ గురించి విదేశాల్లో గొప్పగా చెప్పేవాడిని..

బాలుర వసతి గృహం, అదనపు తరగతి గదుల నిర్మాణాలను 15 నెలల్లో పూర్తి చేస్తామని మంత్రి కేటీఆర్ వెల్లడించారు. వివిధ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా హాస్టల్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. హాస్టల్, తరగతి గదుల నిర్మాణం కోసం రూ.18.75 కోట్లను కేటాయించామని, అవసరమైతే మరిన్ని నిధులను కూడా కేటాయిస్తామన్నారు. 1993 నుంచి 1996 వరకు ఈ కాలేజీలోనే విద్యను అభ్యసించానని, విదేశాలకు వెళ్లినప్పుడు సైతం తాను నిజాం కళాశాలలో విద్యను అభ్యసించానని గర్వంగా చెప్పేవాడినని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

తెలంగాణ టీ శాట్‌తో కలిసి ఉస్మానియా టీవీ ఏర్పాటు చేయడం ద్వారా మారుతున్న పరిస్థితులు, సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా విద్యను మరింత మందికి అందజేసే ప్రయత్నం చేయడం అభినందనీయమన్నారు. నిజాం కళాశాల క్రీడా మైదానాలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఈ భవన నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి అడిక్‌మెట్ వరకు రూ.16 కోట్లతో లింక్‌రోడ్డును వెంటనే మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఈ సంవత్సరం దాదాపు రూ.500 కోట్లను విశ్వవిద్యాలయాల కోసం కేటాయించిందన్నారు. కార్యక్రమంలో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, ఓయూ వీసీ రవీందర్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ భీమా, వైస్ ప్రిన్సిపాల్ ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చందానగర్‌లో అగ్ని ప్రమాదం

- జేపీ సినిమా మల్టీప్లెక్స్‌లో మంటలు
- దాదాపు రూ.కోటి వరకు ఆస్తి నష్టం



హఫీజ్‌పేట్: చందానగర్ గంగారం లోని తపాడియా మారుతీ మాల్‌లోని అయిదో అంతస్తులో శనివారం తెల్లవారుజామున మంటలు చెలరేగాయి. జేపీ సినిమా మల్టీప్లెక్స్‌లో దట్టమైన పొగలు వ్యాపించడంతో జీహెచ్ఎంసీ శానిటేషన్ విభాగం సిబ్బంది వెంటనే ఫైర్, జీహెచ్ఎంసీ, పోలీస్ అధికారులకు సమాచారం అందించారు. మాదాపూర్ ఫైర్ స్టేషన్ నుంచి ఫైర్ ఇంజిన్లను తీసుకువచ్చి మంటలను అదుపు చేశారు. అప్పటికే అయిదో అంతస్తులోని కిచెన్, జేపీ సినిమా కౌంటర్లు, కెఫిటేరియా పూర్తిగా దగ్ధమయ్యాయని జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఫైర్ ఆఫీసర్ గిరిధర్‌రెడ్డి తెలిపారు. మంటలకు అయిదో అంతస్తులోని ముందు భాగంలో ఉన్న ఎలివేషన్ గ్లాసులు రోడ్డుపై పడిపోయాయి. దాదాపు కోటి రూపాయల వరకు ఆస్తి నష్టం జరగవచ్చని అంచనా వేస్తున్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తోనే ప్రమాదం సంభవించవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



యువతకు ఉపాధి కల్పించడమే సెట్విన్ లక్ష్యం



బంజారాహిల్స్: రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యదర్శి సబ్యసాచి ఘోష్ అన్నారు. సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ కె వేణుగోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహించిన స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా సెట్విన్ సంస్థ కూడా ఉద్యోగాలు కల్పిస్తోందన్నారు. అనంతరం సబ్యసాచి ఘోష్‌తోపాటు ఎమ్మెల్సీ మీర్జా రియాజ్ ఉల్ హసన్‌లు డిప్లొమా హోల్డర్లకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అలాగే సంస్థలో శిక్షణ పొంది దేశ విదేశాల్లో స్థిరపడిన యువతీ యువకులకు ప్రోత్సాహక సర్టిఫికెట్లను అందించారు. యువజన సర్వీసుల శాఖ సంచాలకులు డాక్టర్ వాసం వెంకటేశ్వర్లు, సెట్విన్ ఎకౌంట్స్ ఆఫీసర్ ఓం ప్రకాష్, మేనేజర్ ఎంఏ మోయిజ్, సూపరింటెండెంట్ పెంద్యాల ప్రసాద్ రావు, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెట్విన్‌పై రూపొందించిన డాక్యుమెంటరీని ఆవిష్కరించారు.



7వ వర్ధంతి

మీరు చూపిన ప్రేమ, అనురాగం, ఆప్యాయత మా ఉన్నతికి వేసిన పూలబాట. మీరు మా నుండి దూరమై 7 సంIIలు గడిచినను మీ మధురస్మృతులు ఎప్పుడూ మా మదిలో పదిలంగా ఉంటాయి.

కీ.శే. శ్రీమతి G.R. నిర్మల

DYNAMIC TOOLS PVT.LTD.,(STAFF), BALANAGAR, HYD.

దేశానికి గాయాలైతే రాచపుండుగా మారి కబళిస్తుంది

సినీ నటుడు ప్రకాష్‌రాజ్



సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం లోగోను ఆవిష్కరిస్తున్న ప్రకాష్‌రాజ్

సుందరయ్య విజ్ఞానకేంద్రం: శరీరానికి గాయాలైతే మౌనంగా ఉన్నా మానిపోతాయి. కానీ అదే దేశానికి గాయాలైతే రాచపుండుగా మారి దేశాన్ని కబళిస్తాయని ప్రముఖ సినీనటుడు ప్రకాష్‌రాజ్ అన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం' ఆవిర్భావ సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రకాష్‌రాజ్ మాట్లాడుతూ మనం వెళ్తున్న దారిలో రక్తం ఉందని, దాని గురించి రాయాల్సిన బాధ్యత రచయితలు, కవులపై ఉందన్నారు. పార్లమెంటులో మన ప్రజాప్రతినిధుల మధ్య మాటల గారడీ జరిగింది తప్ప మరేమీ లేదన్నారు. వందల రోజులుగా మణిపూర్ మండుతుంటే మన స్టేషన్ మాస్టర్ ప్రధానమంత్రి మోదీ పట్టించుకోవడం లేదన్నారు. జోకర్లను లీడర్లుగా చేస్తే మనం చూసేది సర్కస్ మాత్రమే అని ఎద్దేవా చేశారు. మతం, కులం పేరిట జరిగే రాజకీయాలు దేశానికి చాలా ప్రమాదకరమని, వాటిని వదిలించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. సామాజిక కార్యకర్త, విశ్రాంత ఆచార్యులు పద్మజా షా మాట్లాడుతూ దేశంలో ప్రశ్నించే గొంతుల్ని అణచివేయడానికి సాధనాలుగా న్యాయ వ్యవస్థతో సహ రాజ్యాంగ బద్ధమైన అన్ని వ్యవస్థలను ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ బంగ్యా భూక్యా, సీనియర్ జర్నలిస్టు మిర్ అయాబ్‌అలీఖాన్, కె.శ్రీనివాస్, రచయిత యాఖూబ్, డాక్టర్ పసునూరి రవీందర్, కాత్యాయని విద్మహే, స్కైబాబా, జ్వాలిత, నరేష్‌కుమార్ సూఫీ, నాలేశ్వరం శంకరం, సుంకిరెడ్డి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హింసకు గురయ్యేది అణగారిన వర్గాలే

సాక్షి సిటీబ్యూరో: కులం, మతం వ్యత్యాసాలతో హింసకు గురయ్యేది అణగారిన వర్గాలేనని జర్మనీ భారత మాజీ రాయబారి వినోద్ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం నగరంలోని అంబేద్కర్ రిసోర్స్ సెంటర్‌లో దళిత స్త్రీ శక్తి ఆధ్వర్యంలో 'స్వతంత్ర భారతంలో కులం-మతం-హింస' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మత కలహాలు సృష్టించే రాజకీయ పార్టీలకు తావివ్వద్దని, ఆజ్యం పోసి లబ్ధిపొందేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తాయని ఆరోపించారు. ఇతర దేశాలకు మన దేశానికి చాల వ్యత్యాసాలు ఉన్నాయని, అక్కడ పుట్టగానే అందరూ సమానులైతే.. ఇక్కడ మాత్రం అనేక వ్యత్యాసాలుంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తేడా వలనే హింస రూపం దాల్చుతుందని, దానిని రాజకీయ పార్టీలు ఉపయోగించుకుంటాయన్నారు. పాలకపక్షాలు హింస ద్వారా వ్యత్యాసాలు తీసుకొస్తాయని, గతంలో గుజరాత్,ప్రస్తుతం మణిపూర్ లాంటి ఘటనలు ఎన్నికల ముందు చేసే దుశ్చర్యన్నారు. వక్తలు సూరేపల్లి సుజాత, పీఎస్ఎన్‌మూర్తి మాట్లాడుతూ మతాన్ని పాజిటివ్‌గా చూడకుండా హింసను ప్రేరేపిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ అధ్యక్షత వహించిన సదస్సులో వక్తలు కల్పన. సజయ బిషప్ బాస్కర్, శంకర్, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న దృశ్యం

ఆర్ట్ గ్యాలరీలో ది హైదరాబాద్ ఆర్ట్ ఫెస్టివల్ ప్రారంభం

మాదాపూర్: కళాకారులు వేసిన చిత్రాలు సందేశాత్మకంగా ఉన్నాయని కావ్య కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్‌ఆర్ట్‌గ్యాలరీలో శనివారం ది హైదరాబాద్ ఆర్ట్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కళాకారులు తమ మదిలోని బావాలను చిత్ర రూపంలో గీయగలరని కొనియాడారు. కళాకారులు వేసిన చిత్రాలకు వందల అర్థాలు దాగి ఉంటాయన్నారు. ఈ ప్రదర్శన ఈనెల 21వ తేదీ వరకు కొనసాగనున్నట్టు క్యూరేటర్ పి.జె స్టాలిన్ తెలిపారు. ప్రదర్శనలో 70 మంది కళాకారులు వేసిన 100 చిత్రాలను ప్రదర్శనలో అందుబాటులో ఉంచారు. ప్రదర్శన ఉదయం 10 నుంచి సాయంత్రం 7 గంటల వరకు కొనసాగనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ అధ్యక్షుడు రమణారెడ్డి, కళాకారులు సుప్రజారెడ్డి, పద్మప్రియ, శాలిని, ఆశ తదితరులు పాల్గొన్నారు.



ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్న కావ్యకిషన్‌రెడ్డి తదితరులు





ఆకట్టుకుంటున్న చిత్రాలు

స్ప్రింట్ డయాగ్నొస్టిక్స్ మొబైల్ యాప్ ప్రారంభం

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ రోడ్ నెం. 36లోని స్ప్రింట్ డయాగ్నస్టిక్స్‌లో వినియోగదారుల సౌకర్యార్థం సంస్థ రూపొందించిన అధునాతన మొబైల్ యాప్‌ను శనివారం రాష్ట్ర ఐటీ సెక్రటరీ జయేష్ రంజన్ ప్రారంభించారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఒకే స్వైప్‌తో స్ప్రింట్ యొక్క మొత్తం సేవలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయం అన్నారు. ఆరోగ్య సంరక్షణ రంగం డిజిటల్ పరివర్తన దిశగా వెళ్తున్నదని తమ ప్రభుత్వం డిజిటల్‌సేవలను ఎక్కువగా వినియోగించేలా ప్రోత్సహిస్తున్నదన్నారు. ఆరోగ్య సంరక్షణ, సాంకేతిక సంస్థలకు మద్దతు ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో మమతా వేగుంట, స్ప్రింట్ డయాగ్నస్టిక్స్ సీఎండీ డాక్టర్ అనిల్ కృష్ణ, శరత్‌రెడ్డి, సీవోవో కృష్ణ చైతన్య, పాల్గొన్నారు.



మొబైల్ యాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఐటీ సెక్రటరీ జయేష్ రంజన్

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Real Estate

■ ఈదుల నాగులపల్లి, "గౌతమి నగర్" ప్లాట్లు, వట్టినాగులపల్లి, "శంకర్ హిల్స్" ప్లాట్లు పటాన్ చెరు దగ్గర ఐలాపురం "రాజగోపాల్ నగర్" ప్లాట్లు కావలెను. రమేష్, ఫోన్ : 9866928587 [H-189571]

■ ఇళ్లు, ఇళ్ల స్థలాలు, వ్యవసాయ, వ్యవసాయేతర భూములు వెంచర్ల కోసం ప్రముఖ సంస్థకు తక్షణం కావలెను. రియల్ ఎస్టేట్ ఏజెంట్లు తక్షణం సంప్ర : 9948801113 [HA-30033]

■ గుంటూరుసిటీ,గోరంట్ల,లాం,JKCరోడ్,భవానీ & శక్తినగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, సొసైటీ, బాష్యం, జనచైతన్య మరియు అన్ని వెంచర్ ప్లాట్లు అమ్మదలచినవారు. 9948779955 [G-7353]

■ We Buy Old DTCP and HMDA Resale Plots in Maheshwaram, Nagaram, Tukkuguda, Shamshabad & Surroundings areas Call: 9908224832. [HA-1747]

■ Plots, Villas, Lands / Buy / Sell / Rent, Loans, Prelaunch & Legal Services, Tellapur, Shankarpally, Sangageddy & all Over Hyd. @ Urban Developers Ph: 7013550080 [H-189569]

BUILDING CONSTRUCTION

■ ఇల్లు కట్టి ఇవ్వబడును. 100% వాస్తు క్వాలిటీ మెటీరియల్‌తో 20 సంII అనుభవం గల ఇంజనీర్లు, మేస్త్రీలు మీ బడ్జెట్‌లో కట్టి ఇవ్వబడును. Ph: 7386082969 [H-189465]

FLAT FOR SALE

■ Begumpet Shoper stop back side Ready to move Gated Community 3BHK Flat for Sale, Fully Furnished, 2200 Sft. 3Attached Bathroom, 2 Balcony, 3 Car Parking. Ph: 9703029212 [H-781255]

■ Luxurious 4 BHK (2705 Sft) Flats (1 Flat / Floor) 5 Floors @ Rukmini Enclave, Sundaram Colony, Near to Suchitra & Kompally, Ready to Occupy. Rs. 5,500/- per Sft. 6 Lakhs Amenities, Ph: 9949077488 [HA-94568]

■ 3BHK Ready to Occupy Luxury Flats Near Nacharam / Mallapur Last Few Flats for Sale. Highrise Gated Community with Modern Amenities Must Visit Call: 9502429292. [H-788563]

HOUSE FOR SALE

■ వనస్థలిపురం FCI కాలనిలో నార్త్ వెస్ట్ 270 గజాలు, న్యూ డుప్లెక్స్ హౌస్, G+2, 4800 Sft. 3.4Cr. అమ్మకానికి కలదు. సంప్ర: 9849688626. [HA-1730]

■ Batasingaram 200Sq. Yard 750 Sft. 4 Portion+Comp. Wall + House No+Elec+Bore+Taxup to date very close to Vijayawada Highway. Bank Loan available. Ph: 7842734222 [HA-94564]

■ Hayathnagar G+3 IDDP. Duplex 3BHK House, 220 Sq. Yds. 6100 Sft. Gym Room, Home Theatre, Furniture & Solar Power, 4Cr. Ph: 9440308020. [H-189401]

■ New Duplex House Only 68Lakhs, Gated Cummunity, Devaki Enclave, Thorrur Near Hayathnagar, Opp: Lakshya Intl School, Loan Avbl, G+2 Permission, Ph: 9346928162. [HA-11728]

■ 3Bed Duplex House in 220 Square Yards North Face on 60fts. Road at Jalavayuvihar Colony, Kukatpally For Sale. Ph: 7999949999, 9618165049. [HA-433]

■ 195Sq.Yds G+1 Newly Constructed House (As per Vastu) with 2 Car Parkings for Sale at Hayathnagar, GHMC House Permission. Very Near to NH-65, Besides Sangam Bakes and Cakes. No Brokers Contact: 9951176176. [H-189402]

LAND FOR SALE

■ Rs. 6500 గజం, 400 గజాల ప్లాటు అమ్మబడును @మన్‌సాన్‌పల్లి క్రాస్ రోడ్‌కు & ఇండ్లకు దగ్గర ఔటర్‌రింగ్ రోడ్ నుండి 10నిIIలు DTCP ఫైనల్ అప్రూవల్. ఫోన్ : 9966521191. [HA-788744]

■ కీసర మండలం రంగాపురం డిఫెన్స్ అకాడమి పక్కన పది ఎకరాల విస్తీర్ణం కల్గిన వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. సంప్ర: 9866218176. [H-796931]

■ 2500 Square Yard R. One Zone, In Shankarpally Town Opp PVR Apartments 40 Feet Road, Per Square Yard 62000 Ph: 9347768712, 8008007786. [HA-94472]

■ Gandimaissama R1Zone 10600Sq. yds. Commercial Before ORR Highway Face & 10.5 Acres Shadnagar to Pargi Road Sale. Ph:9160617000, 9701062534 [HA-11718]

LAND WANTED

■ రెండు ఎకరాల వరకు ఫామ్ హౌస్ ఏర్పాటు చేయుటకు షాద్‌నగర్, శంషాబాద్, జడ్చర్ల, చౌటుప్పల్ మరియు భువనగిరి ఏరియాలలో భూమి కావలెను. ఫోన్ :9849972939 [H-781258]

PLOT FOR SALE

■ కడ్తాల్, శ్రీశైలం హైవే, ఫార్మా సిటీ & మైసిగండి & పిరమిడికి అతి దగ్గరలో DTCP Ventures లో Plots కలవు - 10 గ్రామ్ గోల్డ్ స్పెషల్ ఆఫర్, ఏజెంట్స్ కావలెను. పార్ట్ / ఫుల్ టైం. ఫోన్ : 7207210868 [HA-780745]

■ రఘునాథ పురం (యాదగిరిగుట్ట) DTCP ఓపెన్ ప్లాట్స్ యాదగిరిగుట్ట నుంచి 12కి.మీ. మాత్రమే 147 Sq. Yd. 165 Sqyd బిట్స్ కలవు, ముంబై హైవేలో ప్లాట్స్ కలవు. ఫోన్ : 9398726019, 6300563010. [HA-780744]

■ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బెంగుళూరు హైవే తిమ్మాపూర్, కొత్తూరు, నందిగామ ఇళ్లమధ్యలో HMDA వెంచర్‌లో కేII 15 లక్షలకే ప్లాట్ సొంతం లోన్ సౌకర్యం కలదు.(ఏజెంట్లు కావలెను) 9052254789. [HA-788519]

■ లాంచింగ్ ఆఫర్ నెవర్ బిఫోర్ ఎవర్ ఆఫ్టర్ 100 Feet రోడ్ HMDA, DTCP, అప్రూవ్డ్ ఫామ్ ప్లాట్స్ రెడీ టు కన్‌స్ట్రక్షన్ యాచారం Nr. ఫార్మాసిటీ, @ 13799/-, 7999/-, 6999/-, ఫోన్: 7013272282 [HA-423]

■ నారాయణఖేడ్ NIMZ దగ్గరలో 5 లక్షల విలువగల 605గII ఫార్మ్ ల్యాండ్ కేవలం 4లక్షల ఆఫర్ 7 రోజులు పేమెంట్ తో, 50 శ్రీ గంధం మొక్కలతో. ఫోన్ : 9849768476. [H-189279]

■ DTCP అప్రూవ్డ్ సదాశివపేట్, రిజిస్ట్రేషన్ ఆఫీస్ ప్రక్కన ముంబాయి హైవే 2nd బిట్ రెడీ టూ కన్‌స్ట్రక్షన్ గజం 20 వేలు. Negotiable. Ph: 6309771255 [H-189467]

■ @ ఆలేరు-కొలనుపాక జైన్ మందిర్ దగ్గర 100Ft. రోడ్డు, ఆఫర్ రేటు రూ.4299/-కే గజం, అత్యధిక ఆదాయాన్ని ఇచ్చే శ్రీగంధం, పండ్ల చెట్లతో స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర: 9603541641 [HA-11725]

A LEADING PRIVATE SECTOR BANK REQUIRED Commercial Ground Floor Space of 8000sft to 10000sft for lease of 25years in and around Begumpet, S R Nagar, Kukatpally, KPHB, Miyapur, JNTU, Kondapur, Narsingi, Bandlaguda Jagir TSPA junction and Panjagutta

CONTACT Syam Kumar 9004443647 Ayodhya 9154047231

■ బెంగుళూరు హైవే షాద్‌నగర్ దగ్గర HMDA ప్లాట్స్ & రాజాపూర్ దగ్గర ఫ్రూట్స్ ఫామ్ ల్యాండ్, రిసార్ట్ కలిగిన వెంచర్‌లో 2 మరియు 5 గుంటలు ప్లాట్స్ కలవు. సంప్రII 9666695886 [G-3098]

■ Johnson's గ్రామర్ స్కూల్ దగ్గర 45x60, 300గII ప్లాట్ అమ్మకానికి కలదు. LRS అప్రూవల్, హబ్సిగూడ మెట్రో నుండి 1 & 1/2 km, న్యూ రాఘవేంద్ర నగర్. ఫోన్ : 9347819814 [H-189235]

■ గజం కేవలం 2500/- మాత్రమే మీ పెట్టుబడి పదింతలు అయ్యే అద్భుత అవకాశం. సాగర్‌హైవే ఇబ్రహీంపట్నం వద్ద అన్ని డెవలప్‌మెంట్స్‌తో ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 8919577389 [HA-8012]

■ ఆకాశంను అంటుతున్న భూముల ధరలు, నేటి మీ చిన్న పెట్టుబడి రేపటి మీ పిల్లలకు కోట్ల రూపాయల ఆస్తులు యాదాద్రి దగ్గర్లో కేII రూII6 లక్షలకే 120 గజాల ప్లాట్లు కొనండి. Ph: 9515666202 [H-189244]

■ 500/ 1000Sq.yds Commercial Plot/ Shed for Sale at Sanath nagar Industrial Area. Brokers Excuse Contact: 7675855508 [HA-416]

■ 200 Sq.yards Plot, West Facing Near Kiran International School, Boduppal For Sale. Full LRS Paid, Ph: 9032289239, 8121271026 [HA-11733]

■ Hayathnagar Sri Ram Nagar Colony 300Sq yds. S/F, 47K per Sq.Yds. Plot for Sale. (No-Broker) Ph: 9849131095. [H-1734]

■ Manikonda Panchvati Colony East / South Corner 300Sq Yds Plot For Sale Contact 9am to 10pm. Ph: 9246546336. [HA-4252]

■ Marvel Creeks Villa Plots Near Shamshabad Metero Connectivity Well Developed Surroundings with in ORR, Spot Registration: Ph: 9347994962. [HA-3324]

■ Adibatla Mangapally HMDA Approved Sagar Highway Per Yd. 27000/- (Just 3km From ORR Exit No. 12) Bank Loan Available. Ph: 8247505992 [H-788796]

■ 9Lakhs Farm Plot with mango Plants, 2km from NH44, Rangareddy guda, Shadnagar, Beside FilmStudio. Resi / Developments, Gated Community. Ph : 9177385251 [HA-11722]

PROPERTY FOR SALE

■ G+2 Commercial Building 560Yds @ Jai Bhavani Restaurant & Bar, Pillar 102 (N/S) Each Rental Income 4 (L), Ph: 9848035071, 7032194227. [H-189404]

REAL ESTATE WANTED

■ Hyd లో అర్జెంటుగా కమర్షియల్ హోటల్ కొరకు Min 8రూమ్స్ & Above కలిగిన కమర్షియల్ బిల్డింగ్ కావలెను. (Any Floor ok) ఫోన్ : 8639139473 [H-189512]

RENT / COMMERCIAL

■ Commercial Rental: 5 Cloud Kitchens of 350Sq.Ft @ Masab Tank, Main Road, easy access to Swiggy/ Zomato, # 9182559677, 9885271600 [HA-781260]

TO-LET

■ Commercial 2400 Sft. Space for Office/ Storage, 2nd Floor, Rent Rs. 50,000/- per Month, Near Vanasthalipuram Cross Road, Hyd. Contact: 9703456922 [H-780740]

VILLAS FOR SALE

■ New-age design premium villas for sale in Raviryala for just Rs. 1.80 Crores. Contact: + 91 7353585358 Sark Projects [HA-94524]

Services

ASTROLOGY

■ శ్రీదత్తసాయి జ్యోతిష్యపీఠం, ఇండియన్ ఫేమస్ ఆస్ట్రాలజర్ మీ రెండు హస్తరేఖలు ముఖలక్షణం, జన్మ తేదీ, ఫోటో చూసి, మీజీవితసంపూర్ణ భవిష్యత్తు వెంటనే చెప్పబడును, ప్రేమ వివాహం, ఆరోగ్యం, వ్యాపార లాభ నష్టాలు, హబ్సిగూడ St.No.-8.G శాస్త్రి ఫోన్: 8977278272 [H-788514]

BUSINESS SERVICE

■ మీ బంగారం మణప్పురం, ముత్తూట్ మరియు ఏ ఇతర ఫైనాన్స్ లో ఉన్నా మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ఫోన్ : 8886456484. [H-189273]

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-788740]

BUSINESS OFFER

■ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా జాయిన్ కావటానికి సంప్రదించండి ఫోన్ : 9000543747 [HA-11731]

■ Wanted Investors and Financiers for a Software Training and Development Center in Hyderabad for details Contact @ 9182045763. [HA-3338]

CHITS & DEPOSITS

■ కమర్షియల్ ప్రాపర్టీలో 38లక్షల పెట్టుబడితో 54,000/-Pm తక్షణ రాబడి ప్రారంభమవుతుంది ఉచిత నిర్వహణతో 9% to 20% & కపిల్ చిట్స్‌లో 1Lkh to 1Cr. వరకు చిట్స్. ఫోన్ : 9505507118 [H-189514]

GRANITE MACHINES FOR SALE
a) SOCOMEC Italian 72 Multi Wire Variable Thickness Sparingly Used Cutting Machine, In Perfect Running Condition with All Accessories.
b) BARSANTI Italian 16 Head, Brand New Unused Fully Automatic Polishing Line, Perfect Trial Condition with All Accessories.
7397741830 BANGALORE

■ మీరు చిట్స్ వేయాలనుకుంటున్నారా! మా వద్ద లక్ష నుంచి 5 లక్షల వరకు చిట్స్ కలవు. కావల్సిన వారు సంప్రదించండి, వినయ్ గ్రూప్స్ చిట్స్. ఫోన్ : 8121109109 [H-780747]

FOR SALE

■ మేడ్చల్ ఇండస్ట్రియల్ ఏరియా నందు అట్ట పెట్టెల కంపెనీ (Cotton Box) ప్రస్తుతం నడుస్తున్న 1600 గIIల విస్తీర్ణంలో ఉన్న కంపెనీ అమ్మబడును. ఫోన్: 9866218176. [H-796932]

INSURANCE

■ కోటి రూIIలు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూIIల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూIIలు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657. WWW.LICSAMRAT.COM [HA-11726]

INVESTMENTS

■ Buy Commercial Property @ 36L/28.5L & Get Monthly 40K/10K Lifetime with Periodical Increase. Ph: 7799195959 [H-189241]

MACHINES FOR SALE

■ TATA Hitachi Zaxis-370, Two Machines For Sale, Model-2021, Running Hours 15000, Good Running Conditions, @ Andhra Pradesh Granite (Midwest)Pvt.Ltd., Chimakurthy,Ongole - AP. Ph : 7032643709, 9000899762. [HA-501]

SECOND SALES

■ LED TV, ఫ్రిజ్, AC, ఫర్నిచర్, ల్యాప్‌టాప్, ఫోన్, హోటల్, షాపు, ఆఫీసు, ఇంటి ఫర్నిచర్ మరియు చిలుకూరు, శంషాబాద్, బాలాపూర్, ఉప్పల్ ప్లాట్లు కొత్తపేట 2BHK ఫ్లాట్ అమ్మబడును. ఫోన్ : 9963873279. [HA-2804]

HOME NEEDS

PEST CONTROL

■ వాసనలేని మరకలు పడని ISI కెమికల్స్ 5సంII వారంటీతో చెదలు (బొద్దింకలు, నల్లులు బల్లులు) నివారించే సంస్థ, హిందుస్తాన్ పెస్ట్ కంట్రోల్. సంప్ర: 7981533849, 9490179238 [H-189570]

WATER PROOFING

■ అనీశ్వర వాటర్ ప్రూఫింగ్: స్లాబు, బాత్ రూమ్, సైడ్ వాల్స్ రూఫ్, ఎటువంటి బిల్డింగ్ లీకేజీలైనా కెమికల్స్ టెక్నాలజీతో 8సంII గ్యారం టీతో చేయబడును. ఫోన్:8977924633 [HA-513]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Vadde Raju S/o. Vadde Chinna Beesu Palli R/o. 3-10-116 Rd. No. 16, Rajeev Gandhi Nagar, Bachupally, Medchal Malkajgiri, Hyd, TS Changed my name as "KOMIRI YESU RAJU" [H-781259]

■ I, Vade Gopal S/o. Vade Kal Reddy R/o. H. No. 11-13-192/NS/401NS Arcade Apts. Alakapuri Colony, Rd No. 6, R K Puram, Saroornagar R.R.-35, I have changedó my Name to Vade Gopal Reddy S/o. Vade Kal Reddy. [H-788520]

OLD AGE HOME

■ వంట, ఇంటిపనికి, పిల్లలను, వృద్ధులను, పేషెంట్స్‌ని చూసుకోవడానికి, కేర్‌టేకర్స్, ఆయాలను, మీ ఇంటివద్దకు పంపబడును. ఫ్రీ/పు వర్కర్స్ కావలెను. ఫోన్ : 6309807798, 9121099519 [H-788745]

■ శ్రీకాంత్ హోంకేర్: వృద్ధులను, పేషెంట్‌లను, వంట పని చేయుటకు (ఆడ/మగ) ఆయాలు కావలెను. నమ్మకం గల ఆయాలను మీ ఇంటి వద్దకి పంపబడును. సంప్ర: 7780186358, 6304065417. [H-788560]

■ విజేత ఫౌండేషన్: వృద్ధులను, పిల్లలను, పేషెంట్లను చూసుకొనుటకు, ఇంటి/వంట పని చేయుటకు అటెండర్లను పంపబడును. ఫోన్ : 8297887615, 8142187615 [H-788822]

■ గోవా, కర్ణాటక గోకర్ణ, శృంగేరి, ధర్మస్థల, ఉడిపి, మూకాంబిక+20 క్షేత్రాలు 10 రోజులు Sep. 5న, దసరాకు Oct. 12న రామేశ్వరం, అరుణాచలం+30 క్షేత్రాలు 10 రోజులు, లక్ష్మీటూర్స్ - 9866246466 [HA-13656]

TOURS & TRAVELS

■ 29/9 శ్రీలంక యాత్ర 6రోII, 29/10 రామేశ్వరం యాత్ర 10రోII, 29/10/ సోమనాథ్ ఉజ్జయినీ యాత్ర 10రోII, జనవరిలో పూరీ, కలకత్తా, వైద్యనాథ్ యాత్ర 8రోII & కాశీలో 9రిII యాత్ర. జంగం శ్రావణ్ స్వామి. ఫోన్ : 9704841370, 9491010560 [HA-11717]

■ గోవా, కర్ణాటక గోకర్ణ, శృంగేరి, ధర్మస్థల, ఉడిపి, మూకాంబిక+20 క్షేత్రాలు 10 రోజులు Sep. 5న, దసరాకు Oct. 12న రామేశ్వరం, అరుణాచలం+30 క్షేత్రాలు 10 రోజులు, లక్ష్మీటూర్స్ - 9866246466 [HA-13656]

Wanted

■ ఉప్పల్, బోడుప్పల్, నాచారం, బాల్‌నగర్ లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను Q:10th, పాస్, 12hrs, డ్యూటీ, జీ: 14000/ -సంప్ర:7989563904, 8897440008 [H-189469]

■ Office Assistant Cum Receptionist any Degree Sal+Hostel, ఇంటి వద్దనే ఉండే ఆడ పనిమనిషి కావలెను, భోజనం+వసతి, జీ:12వేలు, Hyd, Dr. Srinivas. Ph: 9849596707 [HA-13962]

■ అకౌంటెంట్, కట్టర్ కమ్ బైండర్, ప్రెస్సింగ్ మిషన్ ఆపరేటర్, ప్రింటింగ్ ప్రెస్ లో పనిచేయుటకు కావలెను. ఉత్సవ్ గ్రాఫిక్స్ Nr. డైమండ్ పాయింట్ xరోడ్, సికింద్రాబాద్. సంప్ర: 9848311625 [H-788651]

■ కొంపల్లిలోని ప్రముఖ విద్యాసంస్థ హాస్టల్ లో పనిచేయుటకు వంటమాస్టర్, అసిస్టెంట్ మాస్టర్ & హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయ మైన జీతం+ భోజనం & వసతి. ఫోన్ : 9885554208, 9493979566 [HA-3213]

■ టిఫిన్ సెంటర్‌లో స్టాల్‌బాయ్స్, క్యాషియర్, హాIIకీII స్టాఫ్, టీ మాస్టర్ కావలెను. ఇక్కడే వుండి చేసుకునే వారికి జీతం+ భోజన వసతి కలదు. Ph: 9652134626, 9666934949 [H-781257]

■ సెక్యూరిటీగార్డ్స్ కావలెను. దిల్‌సుఖ్ నగర్, ఎల్.బి. నగర్, హయత్‌నగర్, అత్తాపూర్ ఏరియాలకు Cont: 9160518456, 9963817171 [H-788518]

■ జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45లో పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డులు. హౌస్ కీపింగ్ బాయ్స్ కావలెను. ✆ 9848977496, 9298011777 [B-1165495]

■ వార్డెన్, వంట మాస్టర్ కావలెను. కొంపల్లిలో గల బాయ్స్ హాస్టల్‌లో పనిచేయుటకు వార్డెన్ & మగ వంట మాస్టర్ కావలెను. జీతం + భోజనం + వసతి ✆ 81251 49083 [B-1579]

■ ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు Male ప్రిన్సిపాల్స్ కావలెను. అర్హత: డిగ్రీ, జీతం: 35,000/- వరకు, వయస్సు: 50 ఇయర్స్ లోపు జాబ్ లోకేషన్: అమీర్‌పేట, హైదరాబాద్. ఫోన్: 92487 33323 [G-4551]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్రII 9391912949, 040-40123376. [H-788738]

WANTED
ITI అభ్యర్థులు కావలెను: ITI ఉత్తీర్ణత - స్టెనోగ్రాఫర్ & సెక్రటేరియల్ అసిస్టెంట్/ ఎలక్ట్రానిక్స్ మెకానిక్/ ఎలక్ట్రీషియన్ / డ్రాఫ్ట్స్‌మ్యాన్ అభ్యర్థులు కంప్యూటర్ పరిజ్ఞానం, నేర్చుకోవాలనే సానుకూల దృక్పథం, మంచి రాయడం/ కమ్యూనికేషన్ నైపుణ్యాలు కలిగి ఉండాలి, నిర్మాణం కోసం హైదరాబాద్ నగరంలో పని చేయడానికి కనీసం 2/3 సంవత్సరాలు పాలసీ ఇవ్వడానికి సిద్ధంగా ఉండవలెను/ హై ఎండ్ రెసిడెన్షియల్ హౌస్‌లు/ వాణిజ్య ఆస్తుల మరమ్మతులు మీ రెజ్యూమ్‌తో పాటు ఇంటర్వ్యూ కాల్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు: gayathri.interviews@gmail.com సరైన అభ్యర్థికి మరియు వెంటనే చేరేవారికి చాలా మంచి జీతం: (అనుభవం ఉన్న ITI అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.)

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీవార్డెన్స్, ఆయాలు, వార్డ్ బాయ్స్, భార్యాభర్తలు కావలెను. ఫోన్ : 9391036931, 9246585901 [HA-11729]

■ జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 [HA-11727]

■ INC ఆఫీస్ నందు పనిచేయుటకు యువతి యువకులు కావలెను. P/T-9K / F/T - 24K. ఇతర వివరాలకు ✆ 9848669434 [G-786475]

■ మాతృశ్రీ హోమ్‌కేర్ సర్వీస్, మంచంపై ఉన్న వృద్ధులకు, పేషెంట్లకు, బేబీకేర్, ఇంటి/వంట పనిచేయుటకు అనుభవం గల ఆయాలు, అటెండర్స్, నర్సులు 24 గంII మీ ఇంటికి పంపగలము. ✆ : 99895 58736, 83176 01335 [R-6073]

■ లేపాక్షి హెల్త్ కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీ: 18K, ఏజెంట్ కమీషన్8K ఫోన్: 9640400073 [HA-189320]

■ Civil Engineering - Diploma /Degree B.Com or BSC Trainees Candidates from Reputed Colleges, Drafting Skills, Excel Spreadsheet use, Soft Skills, attitude to learn, to work in Hyderabad for Construction /Repairs of high end residential houses/ Commercial Properties, may drop your Resume for an interview call at: gayathri.interviews@gmail.com. Very Good Salary for the Deserving & For Immediate Joining only. (Experienced persons will also be considered.) [HA-781262]

■ MEENAXY PHARMA(P) Ltd, Wanted Accountant-01, Sales Executives-2, MBA Marketing-4 at Hyderabad. ✆ 90005 95965, 96183 50980. [O-191577]

■ Urgently Required 2 Office Cum Delivery Boy for a RM Garments Shop. Salary : 12000/- + Metro Bus Pass Contact Ph:9391022825, 9989522825. [H-189572]

■ Walk-in- Interview for FITTERS / Electricians / Accountant for gated Community SMR Vinay Fountain head, Miyapur Hyderabad on 13 August, 4 PM. Contact : 9542341512, 9970931923 [H-4405]

■ Urgently Required HK Super visor, HMV Driver, Plumber, Cook, Aya at Manovikas Nagar, Secunderabad. Ph No.: +91-9391603135. [H-94566]

■ Urgently Req: Security Guards, @ Kadtal, Jublihills, Shamshabad & Security Exp. Field Officers @ Banjara Hills. Ph: 8885550346, 9393893120 [H-189381]

■ Wanted Booking Executives From Courier & Logistics Company Good Salary, Kukatpally, Miyapur, Chanda Nagar Area, Call: 9849476143. [H-796930]

■ Wanted Female Office Asst. to Work in an Engineering Industry in Patancheru. Contact : 9440067775. [H-189565]

■ Vision TI HIV Project Wanted Project Manager Qulf. MSW. Women ORW 2Posts Qulf. 10th, at Shapur Hyd. send resumes by 16th, visionorg753@gmail.com 9963914051 [HA-30044]

Urgently Required Delivery Boys/ Bikers in Hyderabad Full / Part Time Salary : Upto 25,000/- to 35,000/- 040-45206109

■ Wanted Experienced DCM Driver for Karoli Pipes, Medchal. Salary: 18000+ Allowances, Contact: 9848924200, 7989550085. [H-788936]

■ Wanted Principals, Salary upto 35,000/- Marketing Vice Principals, Marketing Executives, Counsellors, Qualification: Any Degree, Salary: 12,000/- to 21,000/- Experienced Persons Preferable, Age: 25 to 45, Job Location: Dilsukhnagar, Hyd. Master Minds College. Contact: 8978180857, 9100069434 [G-4554]

■ Computer Hardware Engineers for Printer Installation and networking atractive Salary+TA+DA, 2 Wheeler & Licence is must. ✆ 90320 41574 [B-320]

■ Work from Home, Candidates for Medical Billing work. Typing skills with accuracy must. Sal : 10 K to 20K. Spike test Technologies. ✆ 62812 21683 [B-1575]

■ Urgently Required Plumber, Electrician, Cooking Master, House Keeping Boys and Telecallers for Hotel in Hyd. Ph: 8309909633, 8637338326, 7893174029 [HA-481]

■ Wanted full time Consultants Cardiologist, Pulmonologist, Pediatrics, Neonatologist and Gynaecology for Multi-Specialty Hospitals at Beeram Guda, Patancheru and Isnapur. Ph: 7780294541 [HA-414]

■ Wanted Female Tele Callers & Male Free Lancers Earn Upto 40,000/- per Month. Ph: 9676306365 [H-189376]

FACULTY TEACHERS

■ Wanted Experienced Principal & PET Teacher for Anjani School, Narapally, Ph : 9347521899, 8019601899 [H-189515]

■ Wanted Teachers Trained/Untrained Graduates with Good English Required to teach all subjects. Teachers living in & around Rajendra Nagar Area preferred. Contact: AVM High School, NIRD Road, Rajendranagar. Ph: 8686558822 [HA-29967]

■ Wanted Montessori Trained and Experienced Teachers for Nursery, PPI Science Graduate with B.Ed. I-V and Admn Cum Co-ordinator with Fluent English Sal: 16K-18K, the Notebook School. E/M CBSE Pillar 179, Attapur, Hyd. Ph: 7207880177. [HA-11734]

■ Req. Teachers Hindi, English for H/School & Primary all subjects, Eminent H/School, Karmanghat, Gayatri Nagar. Ph: 9440750422, 9704924828. [HA-780743]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
సాక్షి క్లాసిఫైడ్స్ 3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు). ప్రతి అదనపు లైనుకు రూ. 540/-
గమనిక : ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం
వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell :9912225453

జోన్ సెంటర్స్

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పలి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115